చిన్నారులపై కుక్కల దాడి కలచివేసింది

మంత్రి కొండా సురేఖ.. బాధిత చిన్నారులకు పరామర్శ

చిన్నారిని పరామర్శిస్తున్న మంత్రి సురేఖ

వరంగల్, జనవరి 22 : చిన్నారులపై వీధి కుక్కల దాడి చేసిన ఘటన కలచివేసిందని మంత్రి కొండా సురేఖ అన్నారు. రెండు రోజుల క్రితం ఎల్‌బీ నగర్‌లో వీధి కుక్కలు దాడి చేయగా గాయపడిన ఇద్దరు చిన్నారులను దవాఖానలో సోమవారం మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బల్దియా సిబ్బంది వెంటనే కుక్కలను పట్టుకొని సంతానోత్పత్తి కట్టడికి ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. కుక్కలు, కోతుల నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేస్తామన్నారు. ఆమె వెంట గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, సీఎంహెచ్‌వో రాజేశ్ ఉన్నారు.

దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

కరీమాబాద్ : వందల ఏళ్ల చరిత్ర కలిగిన దర్గా ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఉత్సవాలను పురస్కరించుకుని కమిషనర్, ఇతర శాఖల అధికారులతో ఉర్సులో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని, సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉత్సవాలు ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. 3 రోజుల పాటు (లంగర్) నిత్యాన్నదానం చేస్తామన్నారు.

సర్పంచ్‌ల సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే నాగరాజు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

హసన్‌పర్తి, జనవరి 22 : సర్పంచ్‌ల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీసునీత ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌లు తమ గ్రామాలకు ఎంతో సేవలందించారని కొనియాడారు. ఈ నెలతో సర్పంచ్‌ల పదవీ కాలం అయిపోతున్నందున్న వారిని సన్మానించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాగా, నాగారం, సీతానాగారంలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. అనంతరం భీమారంలో కారు షోరూం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సునీత, వైస్‌ఎంపీపీ రత్నాకర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పనుల్లో అలసత్వం ఉపేక్షించం : ఎమ్మెల్యే దొంతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

నల్లబెల్లి, నర్సంపేట 22 : ప్రజలకు తాగునీరు అందించడం, పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హెచ్చరించారు. నర్సంపేటలోని గెస్ట్‌హౌస్‌లో మిషన్ భగీరథ, పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహించారు. మిషన్ భగీరథ పనుల్లో అధికారుల అలసత్వంపై అసహనం వ్యక్తం చేశారు. పట్టణ కేంద్రంలో రూ. 2 కోట్లతో నిర్మించిన కూరగాయల మార్కెట్‌లో ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వారంలోగా సమస్యల పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటస్వామి, నాయకులు వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, విజయ్ కుమార్, పెండెం లక్ష్మి, వినోద, అంజలి, డీఈ రవీంద్రనాథ్, ఆర్‌ఐ శేఖర్ పాల్గొన్నారు.

వడ్డేపల్లిలో శ్మశానవాటికకు స్థల పరిశీలన

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

న్యూశాయంపేట, జనవరి 22 : వడ్డేపల్లిలో జనరల్ శ్మశాన వాటిక ఏర్పాటుకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల వర్షాలకు వడ్డేపల్లి, గోపాల్‌పూర్ చెరువు, బంధం చెరువులో చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా, వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే శ్మశాన వాటిక కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. అలాగే, వడ్డేపల్లి బండ్‌ను పరిశీలించారు. కాగా, న్యూశాయంపేట దుర్గాదేవికాలనీలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ మామిండ్ల రాజు, వేల్పుల మోహన్‌రావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Warangal-1 బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి కొత్తగట్టు శివకుమార్, తండ్రి: సుధాకర్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర ఆభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి ఆభ్యంతరములకు నా క్లయింటు భాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

ITEM No.1
The house with open place bearing GWMC H.No. 11-25-206, to admeasuring 42.40 Sq.yds equivalent to 35.45 Sq.mts situated at Kothawada Warangal City & District within the limits of GWMC SRO Warangal RO is bounded by East: H.No. 11-25-204 of R. Yashodha, West: Existing Municipal CC Road, North: H.No. 11-25-206/2 of P. Kommalu, South: H.No. 11-25-205/1 & 206/1 of A. Krishnamurthy.

ITEM No.2
The house with open place bearing GWMC H.No. 11-25-206/2 (New), 11-25-74 (Old) to admeasuring 42.50 Sq.yds equivalent to 35.53 Sq.mts situated at Kothawada Warangal City & District within the limits of GWMC SRO Warangal RO is bounded by East: House of Amarnath, West: 20"-0' Wide Road, North: H.No. 11-25-207 of Bathini Sudhakar, South: H.No. 11-25-206 of K. Shiva Kumar (Purchaser).

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 30.01.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం చేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
మల్లంపల్లి	73197354349	బొమ్మరబోయిన ఈశ్వరమ్మ, ఇం.నెం. 2-31, దేవనగర్, మల్లంపల్లి, ములుగు
సెంట్రల్ స్కూల్ కాశీబుగ్గ	73196301885	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సెంట్రల్ స్కూల్ కాశీబుగ్గ	73198079528	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
సెంట్రల్ స్కూల్ కాశీబుగ్గ	73205049066	మార్తా రష్మిక, ఇం.నెం. 16-3-835/1/A, ఫోర్ట్ వరంగల్, వరంగల్
రంగసాయిపేట	73196767595	ఆదెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
రంగసాయిపేట	73197489821	ఆదెపు సంధ్యారాణి, ఇం.నెం. 17-4-192, URSU, కరీమాబాద్, వరంగల్
కాశీబుగ్గ	73198204358	వంగరి విజయ్, ఇం.నెం. 16-02-1948, కరీమాబాద్, సుభాష్ రోడ్, వరంగల్
గార్ల	73195039431	తిప్పరపు రుతు, ఇం.నెం. 1-15, కోత్త పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197162022	బానోత్ భారతి, ఇం.నెం. 17-127, పూసల తాండ, మర్రిగూడెం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197188857	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73210898230	మట్టిపల్లి నాగరాజు, ఇం.నెం. 4-40, పాత పోచారం, గార్ల, మహబూబాబాద్
గార్ల	73196985864	పల్లా సత్యవతి, ఇం.నెం. 2-74, వెంకటేశ్వర బజార్, గార్ల, మహబూబాబాద్
గార్ల	73197002759	ఎమ్మడి శంకర్, ఇం.నెం. 2-31, గోపాలపురం, గార్ల, మహబూబాబాద్
కుమార్‌పల్లి	73197532108	ఒగ్గుల రామచంద్రశేఖర్, ఇం.నెం. 4-6-235/1, బద్ర భవన్, కుమార్‌పల్లి, హన్మకొండ
కుమార్‌పల్లి	73197633821	షెహనాజ్ భాటూన్, ఇం.నెం. 11-24-225, పోచమైదాన్, వరంగల్
కుమార్‌పల్లి	73197884048	రామగిరి దేవేందర్, ఇం.నెం. 3-4-158, కొత్త రాజ్‌పురా, హన్మకొండ, వరంగల్
మర్రిపెడ	73203432020	బొమ్మకంటి రమణ, ఇం.నెం., పీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73208496283	చినల లలిత, ఇం.నెం., పీసంపల్లి, ఎల్లంపేట్, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213294214	కుప్పాల జ్యోతి, ఇం.నెం. 1-153, విస్సంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73213696399	అకుల కలమ్మ, ఇం.నెం. C-12, కొత్తూరు రాంపురం, మర్రిపెడ, మహబూబాబాద్
మర్రిపెడ	73215065190	బొమ్మ నాగలక్ష్మి, ఇం.నెం., పీసంపల్లి, మర్రిపెడ, మహబూబాబాద్

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద **రూ.10,000/-లు తేది: 30.01.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటాదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 22.12.2023 సం/- రీజినల్ మేనేజర్

కాశీబుగ్గ : ఎనుమాముల మార్కెట్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారులు


ఆత్మకూరు : ఎమ్మెల్యే రేవూరిని సన్మానిస్తున్న సభ్యులు

ఖానాపురం : ఎల్ఈడీ స్క్రీన్‌పై తిలకిస్తున్న భక్తులు

పరకాల : నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

శ్రీరామ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- ఊరూరా బాలరాముడి ప్రతిష్ఠాపన పూజలు
- పలుచోట్ల శోభాయాత్రలు, అన్నదానాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, జనవరి 22 : వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా ఆలయాలు శ్రీరామ నామస్మరణతో మార్మోగాయి. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఊరూరా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఓసిటీ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో మంత్రి కొండా సురేఖ పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాగా, శ్రీరాముని శోభాయాత్రను భద్రకాళీ ఆలయ అర్చి గేట్ వద్ద అర్చక, ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ ప్రారంభించారు. శోభాయాత్ర జై శ్రీరాం నినాదాల నడుమ ములుగురోడ్డు, వేయి స్తంభాల ఆలయం, హనుమకొండ చౌరస్తా మీదుగా పబ్లిక్ గార్డెన్ వరకు సాగింది. వేయిస్తంభాల దేవాలయంలో సీతారామచంద్ర స్వామి విగ్రహాలు ప్రతిష్ఠించి సహస్ర దీపాలంకరణ చేసి పూజలు చేశారు. నగరంలోని 33వ డివిజన్ అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న రాజేశ్ స్వీట్ యజమాని రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై పూజలు చేశారు. అలాగే, బట్టలబజార్‌లో వెంకటేశ్వర సేవాసమితి-1,2 ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా, స్టేషన్ రోడ్‌లోని ఆకారపు వారి గుడిలో వినోద్‌కుమార్ వేసిన 11 అడుగుల శ్రీరాముడి పెయింటింగ్ ఆకట్టుకున్నది. కాజీపేట జూబ్లీ మార్కెట్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో సీపీ అంబర్ కిశోర్ ఝా పూజలు చేశారు. మడికొండ బొడ్రాయి వద్ద శ్రీరామ హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో స్క్రీన్ ఏర్పాటు చేసి అయోధ్య మందిరం ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఆత్మకూరులోని వేణుగోపాల స్వామి ఆలయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతేకాకుండా అన్ని గ్రామాల్లో రామ భక్తులు భారీగా ర్యాలీలు నిర్వహించారు. అదేవిధంగా ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తులందరూ తిలకించారు.

వరంగల్ : భద్రకాళీ ఆలయం వద్ద శోభాయాత్రను ప్రారంభిస్తున్న గంగు ఉపేంద్రశర్మ

గిర్మాజీపేట: అండర్‌బ్రిడ్జి వద్ద అన్నం వడ్డిస్తున్న సీపీ అంబర్‌కిశోర్ ఝా


సంగెం : ఆశాలపల్లిలో శోభాయాత్రలో గ్రామస్తులతో ఎంపీటీసీ రజిత

ఆడపిల్లలపై వివక్ష చూపవద్దు : కలెక్టర్ సిక్తా పట్నాయక్

బ్యానర్‌పై సంతకం చేస్తున్న హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జనవరి 22 : ఆడపిల్లలపై వివక్ష రూపుమాపాలంటే కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి మధురిమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరై బాలికా సంరక్షణ, విద్యా సాధికారత కోసం ఏర్పాటు చేసిన బ్యానర్‌పై తొలి సంతకం చేశారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. చట్టవిరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై వైద్యారోగ్య, పోలీస్ శాఖలు నిఘా పెట్టాలన్నారు. బాలికల సంరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్డీవో శ్రీనివాస కుమార్, డీఎంహెచ్‌వో సాంబశివ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, డీసీఎస్‌వో వసంత లక్ష్మి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ దరఖాస్తులను పరిశీలించాలి

కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ ద్వారా వస్తున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో బాధితుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. మొత్తం 45 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో గ్రేటర్ పరిధిలోనివి 6 దరఖాస్తులుండగా, మిగిలినవి 15 శాఖలకు చెందినవి ఉన్నాయి.

అవకతలపై వివరణ ఇవ్వాలి

మడికొండ శివారులో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్క్‌లో జరిగిన అవకతవకలపై రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఏడీని ఆదేశించారు. సోమవారం పార్కు లబ్ధిదారులు తమకు జరిగిన మోసంలో బ్యాంక్ అధికారులు, బిల్డర్లు, పాలకవర్గం, పవర్ లూమ్స్ కంపెనీ యజమాని భాగస్వాముల య్యారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని జిల్లా జౌళి శాఖ ఏడీని ఆదేశించారు.

గోటితో రామ మందిరం


గోరుతో రాముడి రూపం, మందిరాన్ని గీసిన స్వర్ణకారుడు వేణు

హనుమకొండ చౌరస్తా, జనవరి 22 : హనుమకొండ రెడ్డికాలనీకి చెందిన స్వర్ణకారుడు పెండోంట వేణు గోటితో రాముడి రూపాన్ని, రామ మందిరాన్ని గీశాడు. దళసరి డ్రాయింగ్ షీట్‌పై రాముడి రూపం, రామ మందిరాన్ని తన గోటితో గీసి అందరినీ ఆకట్టుకున్నాడు. ఇప్పటివరకు సుమారు 500 నఖ చిత్రాలు గీసినట్లు తెలిపారు.

ట్రాన్స్‌జెండర్ల గుర్తింపునకు చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలా వరంగల్, జనవరి 22 : సమాజంలో ట్రాన్స్‌జెండర్ల గుర్తింపు, గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణిలో మంత్రికి దరఖాస్తు సమర్పించిన నేపథ్యంలో వారి సమస్యలపై ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెప్మా ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లు కమ్యూనిటీ గురింపు పొందేలా చూస్తున్నామని, పునరావాసం కల్పించేందుకు వారికి ఐడీ కార్డులు, రేషన్‌కార్డులు మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సంపత్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థులపై వీధి కుక్కల దాడి

న్యూశాయంపేటలో వారంలో ఐదుగురిపై..

న్యూశాయంపేట, జనవరి 22 : హంటర్ రోడ్డులోని వెల్దండివాడకు చెందిన ఇద్దరు విద్యార్థులపై సోమవారం వీధికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. దీంతో విద్యార్థులకు చికిత్స కోసం దవాఖానకు తీసుకెళ్లారు. వారం రోజుల క్రితం వీధి కుక్కలు ముగ్గురు వ్యక్తులను గాయపరచగా వారు ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలను కట్టడి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

స్వచ్ఛ ఆటో ఓనర్స్ కం డ్రైవర్ల ధర్నా

వరంగల్, జనవరి 22 : స్వచ్ఛ ఆటో ఓనర్ కం డ్రైవర్ పథకంలో భాగంగా పని చేస్తున్న 163 మంది డ్రైవర్లు కార్పొరేషన్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. నాలుగు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. బల్దియా ఆటో ఈఎంఐ చెల్లించక పోవడంతో బ్యాంక్ అధికారుల ఫోన్‌లతో మానసిక వేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఐడీ నంబర్లు కేటాయించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కార్మిక సంఘం నాయకులు సింగారపు బాబు, మహేశ్, రాజారపు భాస్కర్, రఘు, బాబు, రేపూడి కిశోర్, కోర్లపాటి రవీందర్, ఓరుగంటి ప్రవీణ్ ఉన్నారు.

పదవీ కాలం పొడిగించాలి

నల్లబెల్లి, జనవరి 22 : పెండింగ్ బిల్లులు చెల్లించేంత వరకూ సర్పంచ్‌ల పదవీ కాలం రెండేళ్లు పెంచాలని సర్పంచ్‌ల మండల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ అధికారి స్మితా సబర్వాల్, మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఫోరం మండల అధ్యక్షుడు రాజారాం తెలిపారు.

గ్రీవెన్స్ వినతులను త్వరగా పరిష్కరించాలి

వరంగల్, జనవరి 22 : గ్రీవెన్స్ వినతులను సత్వరమే పరిష్కరించాలని బల్దియా అదనపు కమిషనర్లు అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం బల్దియా గ్రీవెన్స్‌లో బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. రంగంపేటలో ఓ ఇంటిలో 20 నెలలుగా నల్లా నీరు రావడం లేదని, కింది స్థాయి సిబ్బంది దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని బాధితురాలు అధికారులకు విన్నవించారు. ఖిలా వరంగల్ ఈద్గాలో పిచ్చిమొక్కలను తొలగించి శుభ్రం చేయాలని ఈద్గా కమిటీ వినతిపత్రం అందజేశారు. శ్రీనివాస కాలనీ, ఎర్రగట్టుగుట్ట వీధి నంబర్-1లో కల్వర్టుకు మరమ్మతులు చేయాలని కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. గ్రీవెన్స్‌లో మొత్తం 57 వినతులు వచ్చాయి. ఎస్ఈలు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిటీ ప్లానర్ వెంకన్న, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డీఎఫ్‌వో శంకరలింగం, హెచ్‌వో రమేశ్, టీపీఆర్‌వో రాజేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

మాతా, శిశు సంరక్షణకు కృషిచేయాలి : డీఎంహెచ్‌వో

గిర్మాజీపేట/నర్సంపేట, జనవరి 22 : మాతా, శిశు సంరక్షణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని వరంగల్ డీఎంహెచ్‌వో కాజీపేట వెంకటరమణ కోరారు. సోమవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌పై ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ గర్భిణులను పరీక్షించి ప్రమాదకర లక్షణాలను అమ్మ కోసం అనే యాప్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషిణి, ఉదయ్‌సింగ్, జ్యోతి, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, జ్ఞానసుందరి, విజయ, మేరీ, నితిన్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు. కాగా, నర్సంపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్ అవగాహన కల్పించారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

హసన్‌పర్తి, జనవరి 22 : గంజాయిని విక్రయిస్తున్న నలుగురిని పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సోమవారం పట్టుకున్నారు. ఎస్సై అశోక్‌కుమార్ కథనం ప్రకారం.. హసన్‌పర్తిలోని పెద్ద చెరువు కట్ట వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా హనుమాన్ ఆలయం వద్ద కరీంనగర్ జిల్లా పోతిరెడ్డిపేటకు చెందిన మహ్మద్ మృద్దీన్(21), ఎల్కపల్లికి చెందిన అరవింద్(23), మరో ఇద్దరు మైనర్లు పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని వారిని తనిఖీ చేశారు. వారి వద్ద 2.400 కిలోల ఎండు గంజాయి దొరికింది. హసన్‌పర్తిలోని కళాశాలల్లో విద్యార్థులకు విక్రయించడానికి వారు వచ్చినట్లు ఎస్సై తెలిపారు. వారి నుంచి బైక్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ పైనుంచి పడి ఇద్దరికి గాయాలు

ఎల్కతుర్తి, జనవరి 22 : ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కింద పడడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఆలకుంట ప్రవీణ్, ఎండీ రియాజ్ ముల్కనూర్ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్‌కు బైక్‌పై వెళ్తున్నారు. ఈ క్రమంలో అదుపుతప్పి కింద పడిపోగా, తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు దవాఖానకు తరలించారు.

వేలేరులో తండ్రీ కూతురుకు..

వేలేరు : బైక్‌ను కారు ఢీకొట్టడంతో తండ్రీ కూతురుకు గాయాలయ్యాయి. శ్రీశైలం తన కూతురు శిరీషతో కలిసి హనుమకొండ నుంచి వేలేరుకు బైక్‌పై వస్తుండగా వేలేరు గురుకుల పాఠశాల సమీపంలో ఎదురుగా వస్తున్న కారు వీరి ఢీకొట్టింది. దీంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చెన్నారావుపేట, జనవరి 22 : నెక్కొండలోని 132/33 కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతు చేస్తున్నందున మండలంలో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని డీఈ సదానందం సోమవారం తెలిపారు.